స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మన లో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమ్యుటియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999–49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999–64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో

తెలంగాణ భేష్

మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో–బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24–26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హా సెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టినట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.



టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్టీటీవీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

'విధానాలు మారకుంటే గుణపాఠం తప్పదు'

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 26: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, కార్మికుల వ్యవహారాల్లో అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేశ్ హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ రైల్వేస్టేషన్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఉత్పత్తి ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలను అమాంతం ఆకాశానికి ఎత్తి అటు రైతులు, ఇటు కార్మికులు, కూలీల పొట్టకొట్టే విధానాలను ప్రభుత్వాలు మానుకోవాలని, లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతామని హెచ్చరించారు.

ఒకరిపై భౌతిక దాడి

రాయపర్తి, నవంబర్ 26: కొత్త రాయపర్తి పరిధిలోని మసీద్–ఏ–ఆలంగీర్‌లో ఇరువర్గాల మధ్య కొంతకాలంగా నెలకొన్న విభేదాలు మంగళవారం భౌతిక దాడులకు దారితీశాయి. స్థానికుల కథనం ప్రకారం.. మసీదులో విధులు నిర్వర్తిస్తున్న ఇమామ్‌సాబ్, మౌజాన్‌సాబ్‌లకు ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలు, మసీద్ పాలక మండలి నియామకం, మసీద్ వారసత్వపు హక్కుల విషయంలో మహ్మద్ అస్గర్ అలీ, గ్రామంలోని ముస్లిం కుటుంబాల మధ్య వివాదం ఉంది. ఈ విషయంలో అస్గర్ అలీ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కొందరికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. దీంతో కోపోద్రిక్తుడైన గౌస్‌ఖాన్ అస్గర్ అలీపై దాడి చేసి గాయపర్చాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇద్దరిని చర్లపల్లి జైలుకు తరలింపు

నెక్కొండ, నవంబర్ 26: గుడుంబా రవాణా, తయారీదారులైన జిల్లాలోని ఇద్దరిపై పీడీయాక్ట్ నమోదు చేసి చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు మంగళవారం తెలిపారు. నర్సంపేట ఎక్సైజ్ పరిధిలోని నెక్కొండ మండలం చెరువు ముందరి తండాకు చెందిన బానోత్ సరియా, పరకాల ఎక్సైజ్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్లకు చెందిన ధరావత్ ధన్‌సింగ్‌పై పీడీయాక్ట్ ప్రయోగించాలని ఎక్సైజ్ అధికారి అరుణ్‌కుమార్ కలెక్టర్‌కు నివేదించారని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలతో వారిని చర్లపల్లికి తరలించినట్లు తెలిపారు.

కాశీబుగ్గలో దొంగల బెడద

కాశీబుగ్గ నవంబర్ 26: కాశీబుగ్గలో దొంగల బెడద రోజు రోజుకూ పెరిగిపోతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఐదు రోజుల క్రితం కాశీబుగ్గ ప్రధాన రోడ్డులోని పద్మశాలీ భవన్ (లైబ్రరీ) వద్ద ఇంటి ఎదుట ఉన్న యమహా ఆర్ఎక్స్–100 బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. సోమవారం అర్ధరాత్రి కాశీబుగ్గ ప్రధాన రోడ్డులోని కూరపాటి వెంటయ్య కిరాణా షాపునకు సంబంధించిన తాళం పగులగొట్టి షటర్‌ను ధ్వంసం చేసేందుకు యత్నించి విఫలమయ్యారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అలాగే, సాయిటీకాలనీ, ఓసిటీ, వివేకానందకాలనీలో ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన బైక్‌ల్లోని పెట్రోల్‌ను దొంగిలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

'అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం'

నల్లబెల్లి, నవంబర్ 26: ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్యాయి శ్రీనివాస్ హెచ్చరించారు. ఐకేపీ ఆధ్వర్యంలో లెంకాలపల్లి, నందిగామ, నల్లబెల్లిలో ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తహసీల్దార్ మప్పు కృష్ణతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం సునీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బత్తిని మహేశ్ పాల్గొన్నారు.

పిల్లలు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్ ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్సీలు సారయ్య, నర్సిరెడ్డి, కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేటరూరల్, నవంబర్ 26: అభివృద్ధికి మూలం సైన్స్ అని, విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. మహేశ్వరంలోని శివానీ పబ్లిక్ స్కూల్‌లో దొంతి అధ్యక్షతన చేపట్టిన జిల్లాస్థాయి సైన్స్ ఇన్‌స్పైర్, విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను మంగళవారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, కలెక్టర్ సత్య శారద హాజరయ్యారు. అభివృద్ధికి, వనరుల పెంపునకు సైన్స్ దోహదం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. సైన్స్‌ఫేర్‌లో ఎగ్జిబిట్లను ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం వంటి శాస్త్రవేత్తలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ సైన్స్‌ఫేర్ ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభాపాటవాలను వెలికితీయొచ్చన్నారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ భారతీయుల్లో సైంటిఫిక్ టెంపర్‌ను పెంచాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు బాల్యం నుంచే శాస్త్రీయ విషయాలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, సీపీవో గోవిందరాజన్, ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్యాయి శ్రీనివాస్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు కొల్లూరి ప్లోరెన్స్, ఉండ్రాతి సృజన్‌తేజ, సుభాష్, ఎంఈవో కొర్ర సారయ్య, స్కూల్ కరస్పాండెంట్ మోతె సమ్మిరెడ్డి, డైరెక్టర్ రాహుల్‌వర్మ, ట్రస్మా నాయకులు కంది గోపాల్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, రమేశ్, పట్టాభి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు గుర్తించాలి

దుగ్గొండి: ఉపాధిహామీ పథకంలో అధికారులు క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను గుర్తించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మందపల్లిలో కలెక్టర్, ఎమ్మెల్సీలు నర్సిరెడ్డి, బస్వారాజు సారయ్యతో కలిసి దొంతి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. తహసీల్దార్ రవిచంద్రరెడ్డి, ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఎంపీవో మోడెం శ్రీధర్‌గౌడ్, ఏపీవో శ్రీనివాస్, సీఐ సాయిరమణ, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్పొరేటర్ ఇంటి ఎదుట ఆందోళన

- తమ డబ్బులు ఇవ్వాలని బాధితుల విజ్ఞప్తి
- కాంగ్రెస్ నాయకుడి హామీతో విరమణ

కార్పొరేటర్ ఇంటి ఎదుట బైఠాయించిన బాధితులు

కాశీబుగ్గ, నవంబర్ 26: తమ డబ్బులు ఇవ్వాలని కోరుతూ మంగళవారం వరంగల్ 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య ఇంటి ఎదుట బాధితులు పెట్రోల్ బాటిల్‌తో వచ్చి ఆందోళన చేశారు. బాధితుల కథనం ప్రకారం.. 14వ డివిజన్ కార్పొరేటర్ సులోచన భర్త మాజీ జడ్పీటీసీ సారయ్య, సుందరయ్యనగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గంద్రాతి భాస్కర్, జంగం రాజు కలిసి భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ క్రమంలో భూమి వివాదాస్పదంగా మారడంతో గొడవలు జరిగాయి. జంగం రాజు, గంద్రాతి భాస్కర్ ల్యాండ్ కొనుగోలు నుంచి విరమించుకున్నారు. దీంతో ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈజీఎస్ ద్వారా రూ. 16 లక్షలను కట్టుకాల్వ మరమ్మతులకు మంజూరు చేయించామన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య, ఏపీవో నాగేశ్వర్ పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో ఎమ్మెల్యే హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులను ప్రారంభించి మామిడి మొక్కలు నాటినారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, ఏపీవో సుశీల్‌కుమార్, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి మోయినోద్దిన్, పాల్గొన్నారు.

సాగునీటి వసతిని పెంచేందుకు కృషి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట/పర్వతగిరి, నవంబర్ 26: రైతులకు సాగునీటి వసతిని మరింత పెంచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బండౌతాపురంలో వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు కట్టుకాల్వ పనులను మంగళవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈజీఎస్ ద్వారా రూ. 16 లక్షలను కట్టుకాల్వ మరమ్మతులకు మంజూరు చేయించామన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య, ఏపీవో నాగేశ్వర్ పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో ఎమ్మెల్యే హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులను ప్రారంభించి మామిడి మొక్కలు నాటినారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, ఏపీవో సుశీల్‌కుమార్, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి మోయినోద్దిన్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఖానాపురం, నవంబర్ 26: మానుకోట జిల్లా కొత్తగూడ, గూడూరు సరిహద్దులో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మండలంలోని కొత్తూరుకు చెందిన ఫొటోగ్రాఫర్ కృతం సాయికుమార్(26) మిత్రులతో కలిసి బైక్‌లపై గుంజేడు ముసలమ్మతల్లి దర్శనానికి వెళ్లారు. అశోక్‌నగర్‌కు చెందిన మరో ఫొటోగ్రాఫర్ కార్తీక్‌తో కలిసి బైక్‌పై తిరిగి ఇంటికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి చెట్టును ఢీకొట్టాడు. సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. కార్తీక్ గాయాలయ్యాయి.

బావిలో పడి గొర్రెలకాపరి..

దుగ్గొండి, నవంబర్ 26: ప్రమాదవశాత్తు బావిలో పడి గొర్రెలకాపరి మృతి చెందిన ఘటన దేశాయిపల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన కోట మల్లయ్య(61) గొర్రెలు కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి గొర్రెల మందుతో అదే గ్రామానికి చెందిన లాసాని శ్రీను భూమి వద్దకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో కాలుజారి వ్యవసాయ బావిలో పడిపోయాడు. పక్కనే మంద వద్ద కాపరిగా ఉన్న మల్లయ్య పెద్ద కుమారుడు రాజు గమనించి వెంటనే స్థానికుల సహాయంతో తాడు కట్టి మల్లయ్యను బయటకు తీయగా, అప్పటికే మృతి చెందాడు. మల్లయ్య చిన్న కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

సంగెం, నవంబర్ 26: ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది. నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన గంధం మారస్వామి(31) తన భార్యతో కలిసి మంచాలు, నవారు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 17న గ్రామ శివారులో క్రిమిసంహారక మందు తాగాడు. వెంటనే అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అతడి సోదరుడు చిన్నయాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో హార్వెస్టర్ దగ్ధం

నల్లబెల్లి, నవంబర్ 26: షార్ట్ సర్క్యూట్‌తో హార్వెస్టర్ దగ్ధమైన ఘటన మండలంలో జరిగింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలానికి చెందిన వ్యక్తి హార్వేస్టర్‌ను తీసుకొచ్చి గొల్లపల్లెలో వరి పంటను నూర్పిడి చేస్తున్నాడు. గంటలతరబడి యంత్రాన్ని నడపడం వల్ల ఇంజిన్ వేడెక్కి షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది.

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - బిర్‌భుంభూనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 11.00,6.00
మహలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
PRASAD ప్రసాద్ - ఎస్.టి.ఆర్.గ్యాక్స్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR పంజాగుట్ట మాల్ - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గచ్చిబౌలియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR పెవిలియన్ ప్రైమ్ - గచ